పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి | చిత్తూరు | అన్నమయ్య | వై.ఎస్.ఆర్ కడప | నంద్యాల | కర్నూలు | అనంతపురం

# తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బెదిరింపు ధోరణితో విజయసాయి మాట్లాడుతున్నారు. గాలి మురళి నాయుడు.

- విలేకరులను ఒరేయ్ అనడం సిగ్గు పడాల్సిన విషయమని వ్యాఖ్య



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.జూలై 19:**వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిపై తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలు మురళి నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విజయసాయికి పిచ్చి పట్టిందని ఆయన అన్నారు. ప్రెస్ మీట్ కు వచ్చిన విలేకరులను 'ఒరేయ్, ఏరా' అని అనడం సిగ్గు పడాల్సిన విషయమని చెప్పారు. ఆయనపై వచ్చిన విమర్శలకు సమాధానాలు ఇవ్వకుండా... మీడియా ప్రతినిధులను కించపరుస్తూ మాట్లాడటం, కులాల ప్రస్తావన తీసుకొని రావడం ఏమిటని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి తప్పులు చేశారని... ఆ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నాడని గాలి మురళి నాయుడు మండిపడ్డారు. మీడియా సంస్థల యాజమాన్యాలు, విలేకరులపై ఆయన చేసిన విమర్శలకు... భవిష్యత్తులో మూల్యం చెల్లించుకుంటారని చెప్పారు. కామంతో, డబ్బు మదంతో విజయసాయిరెడ్డి కళ్లుమూసుకుపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు.విశాఖపట్నంలో చేసిన భు అక్రమాల పై కుటమి ప్రభుత్వం విచారణ జరిపి త్వరలోనే అన్ని లెక్కలు తెలుస్తుందని చెప్పారు.

# రాష్ట్రంలోని ప్రశాంతం వాతావరణాన్ని పాడు చెయ్యకు జగన్ రెడ్డి.

- శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.



**పెన్ పవర్ – శ్రీ కాళహస్తి.జూలై 19.**జనం ఛీకొట్టినా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కి సిగ్గులేకుండా తనుకు అలవాటైన శవ రాజకీయాలు పదేపదే చేస్తున్నారని శ్రీ కాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడు బొజ్జల సుధీర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం పోయాకా రాష్ట్రంలో ఉండకుండా కర్నాటక లోని యలహంక ప్యాలెస్, తాడేపల్లి ప్యాలెస్ ల చుట్టు చక్కర్లు కొట్టడం జరుగుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రశాంతంగా జరుగుతున్న పాలనను చూసి తట్టుకోలేక ఉన్నపళంగా శవ రాజకీయం చెయ్యడానికి జగన్మోహన్ రెడ్డి అసలు ఏం ముఖం పెట్టుకొని వినుకొండకు వెళ్లారని ఆయన ధ్వజమెత్తారు. ఐదేళ్ళలో తన పాలనలో పెంచిపోషించిన రౌడీయిజం, వర్గపోరులే రాష్ట్రంలో నేటి నెత్తుటి మరకలకు కారణమని, వైసీపీ ప్రభు త్వంలోనే తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకుని ఉంటే వినుకొండలో ఈ పరిస్థితి ఇంతవరకు వచ్చేదా అని ప్రశ్నించారు. రషీద్ హత్య అనంతరం వైసీసీ పార్టీ నాయకులు బులుగు మీడియాల ద్వారా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఆయన ఖండించారు. వైసీపీ ప్రభుత్వంలో తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోలేదు. కాబట్టే జిలాని ఇంత దారుణానికి ఒడిగట్టాడని హత్యచేసిన జిలానీ జైలుకు వెళ్ళాడని, హత్యకు గురైన రషీద్ కుటుంబం నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వ్యక్తి చంపిని వ్యక్తి ఇద్దరూ వైసీపీలో తిరిగిన విషయం గుర్తించుకోవాలన్నారు. వారిద్దర మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయని,గతంలో జిలానిపై హత్యయత్నం కేసు నమోదైన విషయాన్ని గుర్తించుకోవాలని తెలిపారు. పూర్తిగా వ్యక్తిగత కారణాలతో హత్య జరిగితే దానిని అడ్డుపెట్టుకొని జగన్ రెడ్డి తనకు మాత్రమే అలవాటు అయిన శవ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వ్యక్తిగత కక్షలను పార్టీలకు అంటకట్టడం దుర్మార్గమన్నారు. ప్రజలు అమాయకులు కాదని గతంలో జగన్ బాబాయి వివేక హత్య కేసులోనే వారి నిజస్వరూపాన్ని రాష్ట్రం మొత్తం చూశారన్నారు. అలాగే ఇప్పుడు వాళ్ళ పార్టీ కార్యకర్తలను ఆ పార్టీ కార్యకర్తలు హత్యచేసిన తెలుగుదేశం పార్టీపై బురద చల్లడం శవరాజకీయం చేయడం వారికే చెల్లిందన్నారు. ఏదైనా హత్య జరగడం బాధాకరమని దీనిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో గంజాయి, రౌడీయిజాన్ని ప్రోత్సహించారని, తప్పులు చేసిన వారిని, దాడులకు పాల్పడిన వారిపై కేసులు పెట్టకుండా నాడు జగన్ రెడ్డి ప్రభుత్వం కాపాడిందని బొజ్జల ఆరోపించారు. గత పాలకులు నిర్లక్ష్యం వల్లనే నేడు రాష్ట్రంలో రౌడీలు తీవ్ర నేరాలకు ఒడిగట్టే దుస్సాహం చేస్తున్నా రని ఆరోపించారు. ఇప్పుడు హత్యచేసిన జిలానీ జైలుకు వెళితే వారి కుటుంబం మొత్తం కష్టాల్లో పడిందని, హత్యకు గురైన రషీదు కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ రెండు నష్టాలకు బాధ్యత వహించాల్సింది జగన్ రెడ్డి అని అన్నారు. ఈ అనుభవాల నేపథ్యంలో రాష్ట్రంలో రౌడీయిజాన్ని, గుండాయిజాన్ని ఉక్కుపాదంతో కుటమి ప్రభుత్వం అణిచివేయడం జరుగుతుందని బొజ్జల హెచ్చరించారు.

# చెవిరెడ్డి దశల వారీగా నీ భాగోతాన్ని ఒక్కొక్కటిగా ప్రజల ముందు బయట పెడతాను

- ఎమ్మెల్యే పులివర్తి నాని.
- నన్ను నిందించిన పరవాలేదు నా కార్యకర్తల జోలికి వస్తే ఒక్క క్షణం కూడా ఉపేక్షించను..
- నాపై జరిగిన దాడిలో నీపాత్ర, నీ కుటుంబం పాత్ర ఉంది...



**పెన్ పవర్ – తిరుపతి,జూలై 19.**తిరుపతి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ నాపై నిందలు వేస్తే ఊరుకుంటానేమో కానీ నా కార్యకర్తపై నిందలు వేస్తే సహించను... నీతో చేయి కలిపి నీ అవినీతిలో భాగస్వాములైన అధికారులు ఇప్పుడు బాధపడుతున్నారు. గత 10 సంవత్సరాలలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని చేసిన అవినీతి బాగోతాల చిట్టాను ఓ వారంలో బహిర్గతం చేస్తానని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వెల్లడించారు. చెవిరెడ్డి లాగా అడ్డదారులు తొక్కి, కాళ్లు పట్టుకొని, ఎదగలేదని ఇక మీదట కూడా వైసీపీ వాళ్ళతో కలవనని స్పష్టం చేశారు. వైసిపి తో కలిసినట్లు తెలిస్తే తన ఇంట్లో వారే తనను వేలేస్తారని స్పష్టం చేశారు. తనను గెలిపించిన టిడిపి కార్యకర్తల జోలికొస్తే వదలనని హెచ్చరించారు. గత ఐదేళ్లలో నాలుగు పదవులను అడ్డుపెట్టుకొని...తిరుమల శ్రీవారి దర్శనాల కుంభకోణం లో సంపాదించిన భారీ మొత్తాన్ని, దాని వెనుక ఉన్న బాధితుల మరియు బలి కానున్న అధికారుల లిస్టును బహిర్గతం చేస్తానన్నారు. నిన్నటి వరకు వీటిని బయట పెడితే అధికారులు బలైయిపోతారని ఆలోచనతో నేడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం నాపై చేసిన తప్పుడు ఆరోపణలను సహించలేక, జీర్ణించుకోలేక తిరుపతి ప్రెస్ క్లబ్ లో సాయంత్రం తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. తన గురించి మాట్లాడి ఉంటే పట్టించుకోని ఉండేవాడిని కాదని, ఆ కార్యకర్తలపై నిందలు చేస్తే సహించనని ఐడియా ముకుంగా తెలిపారు. తాను తన క్వారీలు, ఇండస్ట్రీలలో కరెంట్ బిల్లులు 35 లక్షల వరకు కట్టానన్నారు. ఈ పరిశ్రమలు మూసివేసినా కూడా మినిమం బిల్ నెలకు 56,000 వేలు కట్టేవాడినని తెలియజేశారు. తాను ప్రభుత్వానికి బాకీ అంటూ ఏమీ లేదన్నారు. తన ఇంట్లో బంగారం తాకట్టు పెట్టి నా ఇండస్ట్రీస్ ని నడిపానే గాని అవినీతి చేయలేదన్నారు. పెద్ద పెద్ద రౌడీలను చూశానని చెవిరెడ్డి బెదిరింపులకు తాను భయపడనన్నారు. తిరుమల శ్రీవారి దర్శనాల కుంభకోణం, తుడా నిధుల దుర్వినియోగం ఇతరత్రా ప్రభుత్వ ధన దోపిడీ కుంభకోణాలపై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి జైలు జీవితం ఖాయమన్నారు.తాను న్యాయపరంగానే పోరాడుతానని స్పష్టం చేశారు. వైసీపీలోని చెవిరెడ్డి కార్యకర్తలే తనను గెలిపించారన్నారు. ఇక చెవిరెడ్డి రాజకీయ జీవిత%శీ% సమాప్తమన్నారు. చెవిరెడ్డి అక్రమ భాగోతాలను ఒక్కొక్కటిగా బయటపెడతానని పులివర్తి నాని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని పాలించాలనుకున్నాను. ఇప్పటివరకు నావల్ల కానీ... నా కుటుంబ సభ్యుల వల్ల గాని ఎవరైనా బాధపడి... నష్టపోయి... ఉంటే చెప్పాలని అన్నారు. ఇప్పటివరకు అధికారులను ఎవరిని ఇబ్బంది పెట్టలేదని ఆ మనస్తత్వం నాది కాదని ప్రతి ఒక్కరిని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని కోరానే కానీ ఎవరిని బెదిరింపులకు పాల్పడలేదని ఆయన తెలిపారు.



# తిరుపతిలో వృద్ధురాలి గొంతు కోసి దారుణ హత్య

**పెన్ పవర్ – తిరుపతి, జూలై 19.**తిరుపతి రాయల్ నగర్ లో గురువా రం సాయంత్రం దారుణం జరిగింది. ఇంటిలో చొరబడ్డ అగంత కుడు 67 ఏళ్ల జయలక్ష్మి అనే వృద్ధురాలిని హత్య చేశాడు. ఆమె మనవరాలు 14 ఏళ్ల మైనర్ బాలికపై కూడా కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ముఖానికి మాస్క్ వేసుకుని ఇంటిలోకి చొరబడిన దుండగుడు దారుణానికి ఒడిగట్టాడు. ఆగంతకుడు ఎందుకు ఈ దారుణానికి ఒడి గట్టాడన్న దానిపై పోలీసుల విచార కొనసాగుతుంది.

తిరుపతి రాయల్ నగర్ లో సంచలనంగా మారిన ఈ ఘటనపై పోలీసులు కూడా దర్యాప్తు ప్రారంభించారు. ఘటన స్థలాన్ని పరిశీలిం చిన ఎస్పీ సుబ్బరాయుడు, ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు దారుణంపై ఆరా తీశారు.తిరుపతి రాయల్ నగర్ లోని తిలక్ రోడ్డులోని బసవయ్య అండ్ కో యజమాని శ్రీనివాసరావు ఇంట్లోకి చొరబడ్డాడు అగంతకుడు. శ్రీనివాసరావు తల్లి జయలక్ష్మి, ఆయన భార్య సురక్ష, ఇద్దరు కూతుళ్లు ప్రేరణ, నియాతి, లపై కత్తితో దాడికి పాల్పడి నట్లు గుర్తించారు.

కాగా వృద్ధురాలు జయలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా మనవరాలు 14 ఏళ్ల మైనర్ బాలిక గొంతుపై కత్తితో దాడి జరిగినట్లు గుర్తించారు. దాడి చేసి పారిపోతున్న అగంతకుడు అదే సమ యంలో బయటకు వెళ్లి ఇంటి తిరిగి వచ్చిన శ్రీనివా సరావు భార్య సురక్ష, పెద్ద కూతురు ప్రేరణ పై కూడా దాడికి పాల్పడ్డాడు. మెట్లు ఎక్కుతూ ఎదురు వచ్చిన ఇద్దరిపైనా కత్తి దాడికి ప్రయత్నం చేశాడని పోలీసులు చెబుతున్నారు.. అయితే ఈ దారుణానికి ఒడిగట్టిన హంతకుడు పక్కింటి యువకుడిగా పోలీసులు అనుమానిస్తు న్నారు.

సిసి ఫుటేజీ ఆధారంగా దాడికి పాల్పడిన యువ కుడిని గుర్తించినట్లు పోలీసు లు చెబుతున్నారు. ఈ మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.



# ప్రతిపక్షంలో అలా..అధికారంలో ఇలా స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు ఇదెక్కడి న్యాయం..!

కార్మిక సంఘాలు

**పెన్ ఒవర్ – శ్రీకాళహస్తి,జూలై 19:** ప్రతి పక్షంలో ఉన్నప్పుడు స్కీం వర్కర్లకు అండగా ఉన్నారు..!! అధికారంలోకి రాగానే రాజకీయ వేధింపులు మొదలు పెట్టారు..!! ఇదెక్కడి న్యాయమంటూ కూటమి ప్రభత్వ తీరును సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ఎండగట్టారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శుక్రవారం కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతూ హక్కుల సాధన కోసం గత వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్కీం వర్కర్లుగా పని చేస్తున్న అంగనవాడీలు, ఆశాలు, సంఘమిత్రలు, క్షేత్ర సహాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ ఆయాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పుడు అప్పటి ప్రతిపక్ష పార్టీలు అండగా నిలిచాయని తెలిపారు. ఆ క్రమంలో తాము అధికారంలోకి వస్తే మీపై రాజకీయ వేధింపులు ఉండవనీ, మీ హక్కులన్నిటినీ తీరుస్తామంటూ ఇచ్చిన హామీలను గుర్తు చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక స్కీం వర్కర్లపై యధావిధిగా రాజకీయ వేధింపులు షురూ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని కొన్నిచోట్ల కూటమి నేతలు నేరుగా స్కీం వర్కర్ల ఇళ్లకు వెళ్లి మర్యాదపూర్వకంగా రాజీనామాలు చేయాలనీ, లేకుంటే తగిన పర్యావసనాలు చవిచూడాల్సి వస్తుందంటూ బెదిరించి వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో అలా.. అధికారంలో ఇలా స్కీం వర్కర్లతో వ్యవహరించడం సహేతుకం కాదన్నారు. ఇకనైనా స్కీమ్ వర్కర్లపై అధికార పార్టీ రాజకీయ ఒత్తిళ్ళు మానుకోవాలనీ, లేకుంటే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, ఏఐటియుసి శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి వైఎస్ మణి, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# నా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోనే. చెవిరెడ్డి.



**పెన్‌పవర్ ..తిరుపతి టౌన్.జూలై 19:**టీడీపీ అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లో చంద్రగిరి నియోజకవర్గంలో 34 మంది వైసీపీ నేతలపై భౌతిక దాడులు చేసి ఆస్తులు ధ్వంసం చేశారు.అర్ధరాత్రుల్లో ముసుగులు వేసుకొచ్చి వైసీపీ నేతలను ఎక్కడంటే అక్కడ కొడుతున్నారు.గత ప్రభుత్వంలో అధికారం చేతిలో ఉన్నా పులివర్తి నాని పై ఐదేళ్లలో ఒక్క కేసు కూడా పెట్టలేదు.పులివర్తి నాని తన క్వారీ పైన పెనాల్టీ వేసి మూత వేయించారని చెపుతున్నాడు.. అదంతా అబద్ధం.నాని తన వ్యాపారాల కోసం నాతో పాటు, అప్పటి మైనింగ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ద్వారా పనులు చేయించుకున్నాడు. ఐదేళ్ల జగనన్న ప్రభుత్వంలో ఒక గంట కూడా పులివర్తి నాని క్వారీ మూయలేదు, అలాగే నానికి సంబంధించిన ట్రాన్స్ పోర్ట్ నుంచి రవాణా చేసే 12 లారీలు ఒక్క రోజైనా సీజ్ చేశారా అని ప్రసంగించారు.ఐదేళ్లు నీకు గాడ్ ఫాదర్ లాగా అప్పటి మంత్రి పెద్దిరెడ్డి నిలబడ్డారు .పులివర్తి నాని చంద్రబాబు దగ్గర నన్ను విలన్ గా చూపించి పదవులు పొందాలని చూస్తున్నారు .చంద్రబాబు పాలనలో నంది అవార్డులు ఇస్తే పులివర్తి నాని నటనకు మొదటగా ఇవ్వాలి .ప్రజల్లో సానుభూతి కోసం నాని ఆడిన నాటకాలు కారణంగా ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు అందరూ అకారణంగా సస్పెండ్ అయ్యారు .ఒక వ్యక్తి నాటకంతో అంత

-4లో

# పండ్ల మొక్కల పెంపకం ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధి





● ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్, జులై 19 :** ఏజెన్సీలోని గిరిజన ఉద్యానవన పంటల రైతులను అభివృద్ధి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే అన్నారు. శుక్రవారం స్థానిక హెచ్ యన్ టిసి లో గిరిజన రైతులకు జీడిమామిడి, జాఫరా మొక్కలు పంపిణీ కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధికారి హాజరై మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని ఏడు మండలాలు లోని గిరిజన రైతులకు జీడిమామిడి, మామిడి, డబ్బా, బత్తాయి, నిమ్మ, కొబ్బరి, మునగ, డ్రాగన్ ఫ్రూట్, చింత తదితర మొక్కలు వేసుకొనుటకు ఉపాధి హామీ పథకం ద్వారా శాంక్షన్లు సుమారు 2500 ఎకరాలకు ఇచ్చామని అన్నారు. రంపచోడవరం మండలంలో 550 ఎకరాలు, దేవీపట్నం లో 135 ఎకరాలు, మారేడుమిల్లిలో 550 ఎకరాలు, వై.రామవారంలో 526 ఎకరాలు, అడ్డతీగలలో 159 ఎకరాలు, రాజవొమ్మంగిలో 272 ఎకరాలు మరియు గంగవరంలో 300 ఎకరాలు పంటలు వేసులోనుటకు మంజూరు చేశామన్నారు.

రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల సంరక్షణ కొరకు, ఎరువు కొరకు, నీరు పోసుకున్నందుకు కూలి డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేసే ఉద్యాన పంటల మొక్కలకు గోతులు తీసి మొక్కలు నాటి గోతులు పూడ్చినందుకు రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. జీడి మామిడి మొక్కలు ఇతర రాష్ట్రాల ప్రభుత్వ నర్సరీల నుండి ఐటిడిఏ నర్సరీ నుండి మంచి మొక్కలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీడి జి. శ్రీనివాస్, ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కొమ్మిశెట్టి బాలకృష్ణ, సర్పంచ్ మంగ బొజ్జయ్య, ఉపాధి హామీ ఎపిఓ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ వీరన్న, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా దొరికిన బంగారం అప్పగింత



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19:** దారి మార్గంలో పడిపోయిన బంగారాన్ని మానవత్వంతో నిజాయితీగా తిరిగి ఇచ్చిన ఘటన జగ్గంపేటలో చోటుచేసుకుంది. జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం మీదుగా శుక్రవారం జగ్గంపేట మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలిశెట్టి రాంబాబు, రియల్ ఎస్టేట్ రాజు, పాస్టర్ విలీషా రాజు, ఎన్వియర్ చక్రవర్తి వెళ్తుండగా దారి మార్గంలో పర్స్ కనిపించింది. అందులో బంగారం ఉండడాన్ని గమనించి వెంటనే పోలీస్ స్టేషన్లో అందజేశారు. ఆ పర్సులో ఉన్న బిల్లు బట్టి పోలీసులు ఎంక్వయిరీ చేసి బాధితులను పిలిపించి జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో సీఐ లక్ష్మణరావు, ఎస్సై బలరాం, ఏ ఎస్ ఐ నూకరాజు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో బాధితులకు పోగొట్టుకున్న పర్సు బంగారాన్ని అప్పగించారు. నిజాయితీగా దొరికిన బంగారాన్ని తీసుకువచ్చి అప్పగించిన పాస్టర్లను సీఐ లక్ష్మణరావు అభినందించారు.

## ఎమ్మెల్యే నెహ్రూను కలసిన జడ్పీటీసీ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19:** జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను జగంపేట మండలం ఇర్రిపాక వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గంపేట మండలంలో పలు సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించారు. జగ్గంపేట మండలంలో సుమారు 41 ప్రజా అవసరాలు తీర్చాలని వినతి పత్రం నెహ్రూకు సమర్పించారు. ప్రజా ప్రయోజనాల నిమిత్తం, ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం సహకరించాలని, ప్రజాఅవసరాల నిమిత్తం, మండల అభివృద్ధి నిమిత్తం పార్టీల కతీతంగా శాసనసభ్యుల వారికి సహకరిస్తామని జడ్పీటీసీ బిందుమాధవి ఎమ్మెల్యేకు తెలియజేసారు. దానికి నెహ్రూ సానుకూలంగా స్పందించారు. సమస్యల మీద అధ్యయనం చేసి నిధులు సమకూర్చుకొని పరిష్కరించుకుందామని తెలియజేసారు. ప్రతి అధికారిక కార్యక్రమాలకు జడ్పీటీసీ హాజరుకావాలని నెహ్రూ సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సేవాదళ్ ఒమ్మి రఘురామ్, వారి కుమార్తె లక్ష్మీ తేజస్వీ ఉన్నారు.

## రైతులు నీరు పోయే మార్గాలను ఏర్పాటు చేసుకోవాలి.. ఏవో



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19 :** మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో వరి పొలాలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి రెడ్ల శ్రీరామ్ పరిశీలించారు. ఎద పద్ధతిన నాట్లు వేసిన పంట పొలాలను పరిశీలించి నీరు పోయే మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. మూడు రోజుల పాటు వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నాయని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వరి నారు మళ్ళు మునిగిపోకుండా నీరు పోయే మార్గాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు వేర్లు కుళ్ళిపోకుండా ఉండేందుకు రెండు గ్రాముల కార్బోడిజంతో పాటు కాంపొజెబ్ మిశ్రమాన్ని పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19 :** స్థానిక గోకవరం రోడ్ లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీలో పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఎస్ ప్రసాద్, ఎం.శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, కంప్యూటర్ ల్యాబ్ ను శుక్రవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. కాలేజీ ప్రిన్సిపాల్ బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన శుద్ధి చేసిన మంచినీళ్లు అందించాలని పెద్దాపురం లలిత ఎంటర్ప్రైజెస్ అధినేతలు కాలేజీకి ఆర్వో ప్లాంట్ బహుకరించడం, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కంప్యూటర్ ల్యాబ్ ను కూడా అందించడం వారి సేవా తత్వానికి నిదర్శనమన్నారు. ఒక్క మన కాలేజీలోనే కాకుండా 12 ఆర్వో ప్లాంట్లను అనేక చోట్ల ఏర్పాటు చేసి ఆ ప్లాంట్ల మెయింటినెన్స్ కూడా వీరే చూసుకుంటారని అన్నవరం దేవస్థానంలో కూడా శుద్ధి చేసిన మంచినీళ్లతో పాటు ఒక పెద్ద కళ్యాణమండపం కూడా ఏర్పాటు చేశారని వారి సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జడ్పిటిసి ఒమ్మి బిందు మాధవి, సర్పంచ్ బచ్చల నాగరత్నం, సుధీర్, కొత్త కొండబాబు, జీను మణిబాబు, కందుల చిట్టిబాబు, కొత్త బైరవకృష్ణ, ఒమ్మి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు





**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19 :** జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేటలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల నందు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు రమేష్ భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు వారితోనే కలిసి అక్కడే భోజనాలు చేశారు. అదేవిధంగా పిల్లలకు పాఠ్యపుస్తకాల మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం జగ్గంపేటలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ నందు మొక్కలు నాటారు. అదేవిధంగా జగ్గంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. జగ్గంపేటలోని కృష్ణవేణి థియేటర్ వద్ద జనసేన నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిశీలించిన సీఐ లక్ష్మణరావు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 19 :** సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక సిఐ లక్ష్మణరావు జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ స్టేషన్లో రికార్డులన్నీ కూడా సక్రమంగా ఉండాలన్నారు. దరఖాస్తులను రికార్డులో నమోదు చేయాలని సిబ్బందికి తెలిపారు. అలాగే క్రైమ్ రేటు తగ్గే విధంగా సిబ్బంది అంతా కూడా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఎస్సై బలరాం, ఏఎస్ఐ నూకరాజు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ యూనిఫాం అందజేసిన





● టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి నాయకులు

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 19:** ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు స్కూల్ బ్యాగ్స్ యూనిఫామ్స్ ను విద్యార్థులకు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి నాయకులు పంపిణీ చేశారు. శుక్రవారం ర్యాలి రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సుబ్బలక్ష్మి ఉపాధ్యాయుల స్టాప్ ఆధ్వర్యంలో టిడిపి గ్రామ అధ్యక్షులు మెర్ల నాగేశ్వరరావు, జడ్పీటీసీ బోనం సాయిబాబా, గ్రామ సర్పంచ్ కొడమంచి లక్ష్మి, గ్రామ నాయకులు స్కూల్ బ్యాగ్స్ తో పాటు యూనిఫామ్ పంపిణీ చేశారు. గ్రామంలో ఉన్న నెంబర్ 2 ప్రాథమిక పాఠశాలలో ఆత్రేయపురం టి ఎన్ టి యు సి అధ్యక్షులు గుడేల్ల నాగేంద్ర గౌడ, అత్తిలి వెంకట్, షేక్ గౌస్,పల్లేటి నరసింహమూర్తి,స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని , చదువులో ఉన్నత శిఖరాలను అధిష్టించాలని,అన్నారు, అనంతరం మధ్యాహ్నం భోజనం ప్రతి ఒక్క విద్యార్థి తినాలని, భోజనం ఏర్పాట్లు మీకు నచ్చకపోతే ఉపాధ్యాయులకు ఆ సమాచారం తెలియజేయాలని, సూచించారు,కార్యక్రమంలో టిడిపి జనసేన ఉమ్మడి నాయకులు,పెండెం వెంకన్న, బందెల వీరన్న, కందుల రాంబాబు,వి.సూరిబాబు, నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## రాగోలపల్లిలోని కల్వర్టుపై వేగంగా ప్రవహిస్తున్న కొవ్వాడ కాలువ



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 19:** రాగోలపల్లిలోని కొవ్వాడ కాలువ కల్వర్టుకు రెండు వైపులా సుమారు 50 అడుగుల వరకు రోడ్డు వరద నీరు చేరుకుంది. చుట్టుపక్కల ఉన్న పొలాలు ముంపునకు గురయ్యాయి. దీనితో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కల్వర్టుపై నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో రాగోలపల్లి నుండి తాడిపూడి మీదుగా రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలు అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కారణంగా తీవ్ర నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు.

## నా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోనే. చెవిరెడ్డి.

- 3 పేజి తరువాయి

మంది పోలీసు అధికారులు సస్పెండ్ అయితే పోలీసు అధికారుల సంఘం ఏం పీకుతుంది .నాని నాటకాలు ఆడుతుంటే మీ పోలీసులకు అన్యాయం జరుగుతుంటే పోలీసు అధికారుల సంఘం ప్రశ్నించ లేరాఅని అన్నారు.

సస్పెండ్ అయిన అధికారులు జీతాలు లేక రోడ్ల పైకి వచ్చారు, అయినా వారి గురించి మాట్లాడరా ?గత ఎన్నికల సమయంలో చెవిరెడ్డి కొడుకు చేతిలో ఓడిపోతే నా శవం చూస్తారని, ఇంటింటికీ వెళ్లి ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ చేశారు పులివర్తి నాని.ప్రతి రోజూ అవినీతి ఆరోపణలు వద్దు.. మీ ప్రభుత్వం ద్వారా విచారణ చేయించండి .నాని మాటలు నమ్మి పల్లెలో రాజకీయ గొడవలకు దిగితే ఎవ్వరినీ వదిలే ప్రసక్తే లేదు.గత ప్రభుత్వంలో మిమ్మల్ని ఎంతో మంచిగా చూసుకున్నా.. ఇప్పుడు మీరు నాని మాటలు నమ్మి గొడవలు చేస్తే వడ్డీతో సహా చెల్లించే రోజు ఒకటి వస్తుంది.నాకు ప్రతిపక్షం కొత్తకాదు,పోలీసు కేసులు, జైళ్లు నేను చూడనివి కావు.. నేను దేనికైనా సిద్ధం.విద్యార్థి దశ నుంచే పోరాటం చేసే ఇంత వరకు వచ్చిన వ్యక్తిని,తనతో పాటు తమ పార్టీ నాయకులు, కార్యకర్తల ఓపికను బలహీనత అనుకోవద్దు.ఎంత మందిని కొడతారో కొట్టండి.వడ్డీతో సహా చెల్లిస్తాను.ఇప్పుడు ఎవ్వరినైతే కొడతారో వారి చేతనే మిమ్మల్ని కొట్టిస్తా.ఇంకా ఎన్ని గొడవలు చేస్తారో చేయండి అని అన్నారు.

సమయం వచ్చినప్పుడు చూపిస్తాం.మంచితనాన్ని చేతగానితనం అనుకుంటున్న మీకు హెచ్చరిస్తున్నా.చర్యకు ప్రతి చర్య మాత్రం తప్పకుండా ఉంటుంది.ఇలా దాడులు చేస్తుంటే భగవంతుడు, కుటుంబ సభ్యులు కూడా మిమ్మల్ని క్షమించరు

చంద్రగిరికి వచ్చే ఏ అధికారైనా చట్ట బద్ధంగా న్యాయం పాటించక పోతే ఇక్కడ నుంచి తిరిగి బదిలీపై వెళ్లే లోపు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది .ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా.. న్యాయం, ధర్మం కోసం పనిచేయండి.. అధర్మానికి కొమ్ముకాయవద్దు.ఎవరి మెప్పు కోసమో అధర్మంగా పని చేయడానికి చంద్రగిరికి వచ్చే అధికారులను మాత్రం వదిలిపెట్టను.కొత్తగా అధికారంలోకి వచ్చారు.. వారికి అవకాశం ఇద్దామనుకున్నా.బయటకు వెళ్లి వ్యాపారం చేసుకుందామనుకున్నా.కానీ నన్ను నమ్మిన పార్టీ క్యాడర్ ను ప్రతి రోజు కొడుతుంటే ఎలా వెళ్లగలను.అందుకే ఇకపై పూర్తి సమయం క్యాడర్ తోనే ఉండాలని నిర్ణయించుకున్నా.. ప్రతిపక్షంలో నా పోరాటం ఎలా ఉంటుందో తెలిసేలా చేస్తాను.ఒక్క వైసీపీ కార్యకర్తను కొట్టినా ఇకపై సహించేది లేదు.. ప్రజలు అవకాశం ఇచ్చారు. చక్కగా పరిపాలించి మంచి పేరు తెచ్చుకోండి.పరిస్థితి లాగే కొనసాగితే.. చంద్రగిరి నుంచే మొదతగా పోరాటం మొదలుపెట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఆ పరిస్థితి తెచ్చుకోవద్దు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ యూనిఫామ్ పంపిణీ



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 19:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం అనేక పథకాలు, వసతులు, సౌకర్యాలు ప్రవేశపెట్టిందని ఆత్రేయపురం సర్పంచ్ జి.సుధ అన్నారు.శుక్రవారం ఆత్రేయపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'విద్యార్థి కిట్' పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు 1,2 పి.వి. ప్రసాదరావు, పాచ్ఛా సాహెబ్, గ్రామ నాయకులు ముదునూరి వెంకట్రాజు (గబ్బర్ సింగ్) ఆనందరాజు, ముదునూరి రామ భద్ర రాజు, ముదునూరి సోమరాజు,గాదిరాజు ప్రసాదరాజు,చక్రవర్తి వర్మ,సూరిబాబు, నారాయణరావు, వెంకట్రావు,పాఠశాలల ఉపాధ్యాయులు వెంకటరాజు,సూర్య చంద్రం,రత్నకుమారి, సత్యనారాయణ, సురేష్,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు